# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 31-03-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు జరుపుకుంటున్నారు.**
2. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు బాపట్ల జిల్లాలో పర్యటించి.. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.**
3. **ఢిల్లీలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 ను రేపటి నుండి 3 రోజుల పాటు నిర్వహిస్తున్నారు.**
4. **కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.**
5. **పేదరిక నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాంతరంగా పనిచేస్తున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.**

==========================

రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు జరుపుకుంటున్నారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లింలు నేడు రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. స్థానికంగా ఉన్న ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఇది ఇలా ఉండగా.. ఈదల్ ఫితర్ రంజాన్ పర్వదిన అనంతరం రోజైన రేపు ఐచ్చిక సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

--------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. నిన్న పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో రేపు జరగనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ముఖ్యమంత్రి రేపు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులకు కేటాయించిన పనులను ఈరోజు సాయంత్రానికి పూర్తి చేయాలని తెలుపుతూ....

..వాయిస్ ..35 సెకన్లు....

---

ఢిల్లీలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 ను రేపటి నుండి 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ తెలియచేసింది. దేశం మొత్తం మీద 75 వేలకు పైగా యువత మై భారత్ పోర్టల్ ద్వారా వివిధ విభాగల కింద వీడియో ఎంట్రీలను సమర్పించారని తెలియచేసింది. దేశానికి సంబంధించిన యువత ఇక్కడ నిర్వహించే చర్చలు , పంచుకొనే అభిప్రాయాలు దేశ భవిష్యత్ పురోభివృద్ధికి దోహదం చేస్తాయని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

---

కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. రెండో రోజు విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో కూడా ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ పద్దతిలో –డీఎస్సీ నోటిఫికేషన్‌ను భర్తీ చేయాలని రాష్ట్ర నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

---

పేదరిక నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాంతరంగా పనిచేస్తున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన సంస్థాగత సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందని తెలియజేస్తూ...

..వాయిస్ ..40 సెకన్లు....

---

పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్ లో సాగు చేసిన మినుములు కొనుగోలుకు సంబంధించి పేరు నమోదు ప్రక్రియ ప్రారంభించామని సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్ శోబిక తెలిపారు. నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా , రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో మినుములు కొనుగోలు చేయడం జరుగుతుందని ఈరోజు ఒక ప్రకటన విడుదల చేశారు. క్వింటా మినుములకు 7 వేల 400 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ–క్రాప్, ఈ–కెవైసీ చేయించుకున్న రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో సీ.ఎం.ఎ.పి.పిలో పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పంటను విక్రయించాలని ఆమె సూచించారు.

---

రైతులకు మేలు చేకూర్చే ఉద్దేశంతో బయోగ్యాస్ యూనిట్‌ను కనిగిరి నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. స్థానిక రామనగర్‌లోని తన కార్యాల యంలో నిన్న ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రిలయన్స్ సంస్థకు

సొంత భూములు కౌలుకు ఇస్తే ఎకరాకు సంవత్సరానికి 31 వేల రూపాయలు ఇస్తారన్నారు. సొంతంగా సాగు చేసే రైతులకు సంస్థ విత్తనాలు, ఎరువులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ప్రోత్సహిస్తుందన్నారు. అలా సాగు చేయడం వల్ల 60వేల రూపాయలకుపైగా ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు.

-----------------------------

రాష్ట్రంలో రానున్న విద్యా సంవత్సరం నుండి పాఠ్య ప్రణాళికలో మార్పులు చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్ పర్యటించి.. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... విద్యారంగంలో భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయబోతున్నామని ఆయన తెలిపారు.

-----------------------------

హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65వ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ - ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్‌ట్యాక్స్ రేపటి నుంచి అమలులోకి వస్తుంది. హైదరాబాద్-విజయవాడ మార్గానికి సంబంధించి తెలంగాణలోని చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, రాష్ట్రంలో నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. తగ్గించిన టోల్ ట్యాక్స్‌లు ఏడాది పాటు 2026 మార్చి 31 వరకు అమల్లో ఉంటాయి.

-----------------------------

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్‌లో భాగంగా ఇవాళ మరో కీలక మ్యాచ్ జరగనుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో... ముంబై ఇండియన్స్ - కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

-----------------------------

వైద్య ఖర్చుల కోసం ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆలోచన అని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. బాపట్ల జిల్లా, ఇసుకదర్శిలోని ఏలూరి క్యాంప్ కార్యాలయంలో 43 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. మొత్తం 22 లక్షల 82 వేల రూపాయలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

-----------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి జి. లక్ష్మీ కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్...35 సెకన్లు....

=====================